అక్రమ కేసులు ఎత్తివేయాలి

లగచర్ల రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని బీఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల భూములు లాక్కోవాలని చూస్తుందని మండిపడ్డారు. రైతులకు బేడీలు వేసి ఆసుపత్రికి తీసుకురావడం సరికాదన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.

- రైతులను విడుదల చేయాలని బీఆర్‌ఎస్ నాయకుల డిమాండ్
- జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు


బోథ్: అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


ఆదిలాబాద్‌టౌన్: వినతిపత్రం ఇస్తున్న నాయకులు


ఇంద్రవెల్లిలో..

తలమడుగు: రైతులను వెంటనే విడుదల చేయాలని బీఆర్‌ఎస్ నాయకులు సుంకిడి గ్రామంలో అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు మొట్టి కిరణ్ కుమార్, కన్వీనర్ వెంకటేశ్, పిడుగు అభిరామ్‌రెడ్డి, అబ్దుల్లా, సుదర్శన్ రెడ్డి, జనార్దన్, తోట శీను, మగ్గిడి ప్రకాష్, గంగాధర్, మహేశ్, రామ్ కిషన్ పాల్గొన్నారు.

నార్నూర్: ఫార్మా పేరుతో లగచర్ల రైతుల భూములు లాక్కోవడం సరికాదని ఫ్యాక్స్ చైర్మన్ ఆడే సురేశ్ అన్నారు. మండల కేంద్రంలోని గాంధీచౌక్ వద్ద నిరసన చేపట్టారు. రైతులపై అక్రమ కేసులు బనాయించి థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ఆరోపించారు. నాయకులు ఫెరోజ్ ఖాన్, సయ్యద్ ఖాసిం, శివాజీ రాథోడ్, సుభాష్ రాథోడ్ పాల్గొన్నారు.

సిరికొండ: అక్రమ కేసులు పెట్టి ప్రభుత్వం రైతులను ఆడుకుంటుందని సిరికొండ బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. మండల కేంద్రంలో అంబేడ్కర్ చిత్రపటానికి వినతిపత్రం అందజేశారు., రైతుల చేతులకు బేడీలు వేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మాజీ సర్పంచ్ పెంటన్న, సూర్యకాంత్ రోహిదాస్, విజయ్‌కుమార్, మల్లేశ్, సునీల్ ప్రకాశ్, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బోథ్: లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారికి బేడీలు వేయడంపై బీఆర్‌ఎస్ నాయకులు మండిపడ్డారు. దీనికి నిరసనగా మంగళవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ప్లకార్డులు పట్టుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బోథ్, సొనాలలో అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. మండల అధ్యక్షులు నారాయణ రెడ్డి, రైతు విభాగం అధ్యక్షుడు బొడ్డు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్: కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజానీకం ఇబ్బంది పడుతున్నారని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్ అన్నారు. మంగళవారం మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ నేతృత్వంలో పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. రైతులకు బేడీలు వేసి తీసుకెళ్లడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రైతుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరిని అవలంభిస్తోందని ఆరోపించారు. నాయకులు విజ్జగిరి నారాయణ, యూనుస్ అక్బాని, సాజిదోద్దీన్, గంద్రత్ రమేశ్, రాజన్న, బిట్టు సతీష్, కస్తాల ప్రేమల, పర్వీన్, అశోక్ స్వామి, కొండ గణేష్, ధర్మపాల్ పాల్గొన్నారు.

తాంసి: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. లగచర్ల రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేసి, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గంధం రమణ, మండల నాయకులు వినోద్‌రెడ్డి, కృష్ణ, నర్సింగ్, అశోక్, అనిల్ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టడం హేయమైన చర్య అని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మారుతి డొంగ్రె అన్నారు. మండలకేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ పాలనలో నిరంకుశ, అమానవీయ చర్యలకు పాల్పడుతుందన్నారు. మాజీ జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అంజద్, మీర్జా జీలానిబేగ్, మడావి భీంరావ్, ధన్‌రాజ్, గణేష్ టోహేరే, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇచ్చోడ: రైతులకు బేడీలు వేయడం కాంగ్రెస్ పార్టీకి సిగ్గు చేటని బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి మండిపడ్డారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందచేసి నిరసన తెలిపారు. రైతు పేరు చెప్పుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై కేసులు పెట్టడం సరికాదన్నారు. నాయకులు గాడ్గే సుభాష్, పాండరంగ్, మహేందర్‌రెడ్డి, సాబీర్ పాల్గొన్నారు.

నేరడిగొండ: రైతులపై అక్రమంగా కేసులు పెట్టి జైలులో నిర్బంధించడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనమని మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అల్లూరి శివారెడ్డిలు అన్నారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు ఏలేటి రవీందర్ రెడ్డి, అంబేకర్ పండరి, దేవేందర్ రెడ్డి, కుంట కిరణ్ కుమార్‌రెడ్డి, రాథోడ్ సురేందర్, ఉప్పు పోశెట్టి, మహేందర్ రెడ్డి, కరణ్‌సింగ్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి


నియామక పత్రం ఇస్తున్న గజేందర్

ఇచ్చోడ: పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రానికి చెందిన ఠాకుర్ విజయ్‌సింగ్‌కు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమాక పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహిముద్‌ఖాన్, మార్కెట్ చైర్మన్ సత్యవతి కోటేశ్వర్, మార్కెట్ చైర్మన్ సత్యవతి కోటేశ్వర్, క్లైం నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ


చెక్కు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నేరడిగొండ: మండలంలోని వడూర్ గ్రామానికి చెందిన నాయిడి రాజన్నకు రూ.60వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కు మంజూరు కాగా మంగళవారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాయిడి రవి, నాయకులతో కలిసి అందజేశారు. కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ గాదె సంతోష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల శంకర్, నవీన్, మహేందర్, బొలిశెట్టి రాములు, ఊషన్న, పెద బాపు, రామకృష్ణ, ఇసాక్, రాహిల్, ఆసిఫ్, కుంట శంకర్, నరసయ్య పాల్గొన్నారు.

తలమడుగు: మండలంలోని రుయ్యాడి గ్రామానికి చెందిన బొజ్జ రాజుకు మంజూరైన రూ. 60,000 రూపాయల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును మంగళవారం మాజీ జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆడే గజేందర్ సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బొల్లారాపు బాబాన్న, మాజీ ఎంపీపీ కల్యాణం లక్ష్మి, వెంకన్న యాదవ్, చందర్, నిట్టెడి అశోక్, లోక ప్రవీణ్ రెడ్డి, గాజుల సాంబశివ్, నారాయణ పాల్గొన్నారు.

సీఐగా బాధ్యతలు స్వీకరణ


శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్సై ప్రవీణ్ కుమార్

బోథ్: బోథ్ సీఐగా వెంకటేశ్వరరావు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రవీణ్ కుమార్ సీఐకి ఘన స్వాగతం పలికి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బోథ్ సీఐగా విధులు నిర్వర్తించిన రమేశ్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో వెంకటేశ్వర్‌రావు బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సన్మానం

బోథ్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర రావును బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పసుల చంటి, మెరుగు భోజన్నలు మంగళవారం సీఐ కార్యాలయంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

పారిశుద్ధ్య కార్మికుల ముందస్తు అరెస్టు


పోలీసుల అదుపులో పారిశుద్ధ్య కార్మికులు

బోథ్: గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు పెండింగ్‌లో ఉండడంతో రాష్ట్ర వ్యాప్తంగా పారిశుద్ధ్య కార్మికులు మంగళవారం చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో పోలీసులు బోథ్ మండల కేంద్రంలోని పారిశుద్ధ్య కార్మికులను అసెంబ్లీకి వెళ్లకుండా ఉదయమే ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. పారిశుద్ధ్య కార్మికుల సంఘం అధ్యక్షుడు కలిగేటి గంగయ్య, భూమన్న, అడెల్లు, బానయ్యలను పోలీసులు ఆదుపులోకి తీసుకున్నారు. కాగా తమ జీతాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

19న కరాటే ఎంపిక పోటీలు

ఆదిలాబాద్: సీఎం కప్ జిల్లాస్థాయి ఎంపిక పోటీల్లో భాగంగా ఈనెల 19న కరాటే పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ అధ్యక్షుడు ముఖేష్, గౌరవ అధ్యక్షుడు రవికాంత్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో అండర్ 14, 15, 16, 17 వయస్సుల వారికి, ఎంపిక పోటీలు ఉంటాయన్నారు. అర్హులైన క్రీడాకారులు తమ వెంట ఆధార్ కార్డు, పుట్టిన తేదీ సర్టిఫికెట్లతో పోటీలకు హాజరుకావాలని కోరారు. వివరాలకు 94407 20131 సంప్రదించాలన్నారు.

దుప్పట్లు పంపిణీ

ఇంద్రవెల్లి: మండలంలోని అంజీ, మర్కగూడ, నవగూడ గ్రామాల్లోని నిరుపేద కుటుంబాలకు మంగళవారం సత్యాత్మ క్లిప్తా సేవ సమితి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యాత్మ క్లిప్తా సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రామారావ్ మాట్లాడుతూ.. చలి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతీ ఏడాది నిరుపేదలకు తమ సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేయడంతో పాటు ఆపదలో ఉన్న కుటుంబాలను గుర్తించి ఆదుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముఖడే ఉత్తం, తదితరులు పాల్గొన్నారు.

తలమడుగు: వారం రోజులుగా చలి తీవ్రత ఎక్కువ కావడంతో మానవత దృక్పథంతో ఆదిలాబాద్ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త 50 మంది వృద్ధులకు దుప్పట్లు, స్వెటర్లను మంగళవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా సామాజిక కార్యకర్త పసుపుల రాజు మాట్లాడుతూ జిల్లాలో చలి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని మండలంలోని లింగి వృద్ధాశ్రమంలో దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రతిఒక్కరూ సేవ చేయాలన్నారు. ప్రముఖ న్యాయవాది శ్రావణకుమార్ జాదవ్, దొంతుల ప్రవీణ్‌కుమార్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కళాశాలలో అల్పాహారం ప్రారంభం


అల్పాహారం ప్రారంభిస్తున్న డీఐఈవో

ఇచ్చోడ: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం అల్పాహార కార్యక్రమాన్ని డీఐఈవో రవీందర్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు ప్రతీరోజు మధ్యాహ్నం అల్పాహారం పెట్టేందుకు కళాశాల ప్రిన్సిపాల్ శంకర్, జీజేఎల్ఏ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, సిబ్బంది ముందుకు రావడం అభినందనీయమన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు వచ్చి చదువుకోవాలన్నారు. ప్రభుత్వ కళాశాలలో ప్రైవేట్‌కు దీటుగా ఎంతో నిష్ణతులైన అధ్యాపక బృందం ఉందన్నారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం ప్రభాకర్‌రెడ్డి, సోమన్న, గోవర్ధన్, రాజేశ్వర్, బాలాజీ, నాగభూషన్, భాస్కర్, శ్రీనివాస్, మాధవితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

పంపిణీకి నోచుకోని క్రీడా సామగ్రి


మూలకు పడేసిన క్రీడా సామగ్రి

నార్నూర్: గత ప్రభుత్వ హయాంలో గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు గ్రామ పంచాయతీలకు స్పోర్ట్స్ కిడ్స్ (క్రీడా సామగ్రి) పంపిణీ చేశారు. నార్నూర్ మండలానికి 23 గ్రామ పంచాయతీలకు 103 హ్యాబిటేషన్ గ్రామాలు ఉన్నాయి. మొత్తం 17 క్రీడా సామగ్రి (స్పోర్ట్స్ కిట్స్) ను గత ప్రభుత్వం పంపిణీ చేసింది. కానీ అధికారుల నిర్లక్ష్యంతో క్రీడా సామగ్రి గత మూడేళ్లుగా పంపిణీకి నోచుకోవడం లేదు. ఎంపీడీవో భవనంలోనే తుప్పు పడుతున్నాయి. గ్రామీణ క్రీడాలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు అనేక ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం, ఆలసత్వం వలన గ్రామానికి చెందిన యువతీ యువకులు క్రీడాలకు దూరమవుతున్నారు. గత మూడేళ్లుగా అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై ప్రజలు అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. క్రీడా సామగ్రిని పంపిణీ చేయకుండా అధికారులు జాప్యం చేయడంపై అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు. నిర్లక్ష్యం చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పని చేయాలి


మాట్లాడుతున్న ఎంఈవో పవార్ అనిత

నార్నూర్: గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసం ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పని చేయాలని ఎంఈవో పవార్ అనిత అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని విజయనగర్ కాలనీ మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలన్నారు. ఉపాధ్యాయులు కచ్చితంగా సమయపాలన పాటించాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బాలరత్న అవార్డులు


అవార్డులు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

తాంసి: పొన్నారి ప్రాథమిక పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఇటీవల బాలరత్న అవార్డులు మంగళవారం అందుకున్నారు. ఈనెల 15న ఆదివారం జిల్లా కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో తెలుగు వెలుగు సాహిత్య జాతీయ స్థాయి 3వ వార్షికోత్సవ సాహిత్య సంబురాలను నిర్వహించారు. సంబురాల్లో పొన్నారి పాఠశాలకు చెందిన బి.లేఖశ్రీ,, షేక్ నిహాల్ అనే విద్యార్థులు చదువులో ప్రతిభ కనబర్చాడంతో బాలరత్న అవార్డులు అందజేశారు. తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ అధ్యక్షుడు మూర్తి, రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్ చేతులమీదుగా అందజేశారు. మాజీ సర్పంచ్ అశోక్, పాఠశాల చైర్మన్ కవిత, ఉపాధ్యాయులు సరిత, గ్రామస్తులు విద్యార్థులను అభినందించారు.

తుది ఓటరు జాబితా విడుదల


ఓటరు జాబితా విడుదల చేస్తున్న ఎంపీడీవో లక్ష్మణ్

ఇచ్చోడ: మండల తుది ఓటరు జాబితాను మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మణ్ విడుదల చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా 33 గ్రామ పంచాయతీలో పూర్తిస్థాయిలో కసరత్తు చేసి తుది ఓటరు జాబితా రూపొందించారు. 33 గ్రామపంచాయతీలో 276 వార్డులు, 276 పోలింగ్ స్టేషన్లు ఉన్నట్లు తెలిపారు. పురుషుల ఓటర్ల సంఖ్య 17,0006, మహిళ ఓటర్ల సంఖ్య 17, 918 ఉండగా.. ఒక్కరు ట్రాన్స్‌జెండర్‌తో కలుపుకొని 34,925 మంది ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. ఇచ్చోడ మేజర్ గ్రామ పంచాయతీలో 16 వార్డులు ఉండగా.. 9,099 మంది ఓటర్లు ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీవో సత్యానంద్, ఈజీవోఎస్ ఏపీవో నరేందర్‌గౌడ్, ఎంపీడీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు యోగాపై అవగాహన


యోగా చేయిస్తున్న శిక్షకురాలు మునిగెల యోగిత

బోథ్: సొనాల గ్రామంలోని జిలా పరిషత్ సెకండరీ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు యోగా శిక్షకురాలు మునిగెల యోగిత యోగాపై అవగాహన కల్పించారు. విద్యార్థులతో యోగాసనాలు చేయించారు. విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించడానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ప్రశాంత యోగాతో సాధ్యమన్నారు.ప్రధానోపాధ్యాయులు దేశ్‌ముక్ సచిన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

చట్టాలపై అవగాహన అవసరం


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ శ్రీనివాస్

ఆదిలాబాద్‌టౌన్: విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఆదిలాబాద్ మహిళ పోలీస్‌స్టేషన్ సీఐ శ్రీనివాస్ అన్నారు. మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు జిల్లా కేంద్రంలోని మహిళ పోలీస్‌స్టేషన్ సందర్శించారు. పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది విధులు, రిపోర్టు ఎలా చేయాలి, వేధింపులు, హింస వంటి సమస్యల కోసం పోలీసుల సాయం, మహిళల భద్రత, ఉమెన్ హెల్ప్ డెస్క్, పిటిషన్ ఎంక్వైరీ ప్రాసెస్, డయల్ 100 సర్వీస్, షీటీమ్, ఎఫ్ఐఆర్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. చట్టాలపై అవగాహన కలిగి ఉంటేనే హక్కులను సాధించుకోవచ్చని సూచించారు. చదువుతోనే అన్నిరంగాల్లో రాణించవచ్చన్నారు. కార్యక్రమంలో మహిళ సాధికార కేంద్రం కోఆర్డినేటర్ యశోద, ఏఎస్సై అనిత, రహిమాన్ ఖాన్, కానిస్టేబుళ్లు సింధు, జ్యోతి, సఖీ కేంద్రం నిర్వాహకురాలు సరస్వతి, కోటేశ్వర్, నిఖాశేశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

'జర్నలిస్టుల ఇళ్లస్థలాల కోసం ఉద్యమిస్తాం'


సభ్యత్వ రశీదు అందజేస్తున్న అధ్యక్షుడు దేవిదాస్

కైలాస్‌నగర్: అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు అందించేందుకు సంఘం పక్షాన ఉద్యమిస్తామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఐజేయూ) జిల్లా కన్వీనర్ పి.దేవిదాస్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ భవన్‌లో సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సభ్యత్వాన్ని స్వీకరించగా వారికి రశీదు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా ఉన్నాతాధికారులతో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కో కన్వీనర్ ఎం.రాజేశ్వర్, సీనియర్ జర్నలిస్టులు జి.మహేందర్ రెడ్డి, రఘు జోషి, గంట వినోద్, దత్తాత్రీ, లెనిన్, దేవిదాస్ పాల్గొన్నారు.

కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

- అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయాలని డిమాండ్
- ఎంపీడీవోకు వినతిపత్రం అందజేసిన పంచాయతీ కార్యదర్శులు


వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

నార్నూర్: పంచాయితీ కార్యదర్శులపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని, అక్రమ డిప్యుటేషన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జవహర్‌లాల్‌కు పంచాయతీ కార్యదర్శులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీడీవో కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న ఓ అధికారి పంచాయతీ కార్యదర్శులపై చిన్న చూపు చూస్తూ రాయటానికి వీలులేని పదాలతో నోటి దురుసు ప్రదర్శిస్తూ అవమానించాడని ఆరోపించారు. ప్రశ్నించిన పంచాయతీ కార్యదర్శుల విషయంలో ఎంపీడీవో, ఎంపీవోలకు సమాచారం ఇవ్వకుండా కక్షపూరితంగా జిల్లా అధికారులకు తప్పుడు సమాచారాన్ని చేరవేసి పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకునే విధంగా చేస్తున్నారని మండిపడ్డారు. విధులు నిర్వర్తించాలంటేనే భయం అవుతుందన్నారు. గుండాల పంచాయతీ కార్యదర్శి రాజును ఇచ్చోడ మండలానికి బదిలీ చేయడం అన్యాయమన్నారు. అతనిపై అక్రమంగా డిప్యూటేషన్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు నీరజ్, కాశీరాం, లవకుమార్, శ్రీనివాస్, రామ్‌సింగ్, రాజశేఖర్, రాజన్న, రూప్‌దేవ్, నెహ్రూ, మోతీరాం, శ్రీనివాస్, రాధిక, మమత, తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి


అభినందిస్తున్న ఆడే గజేందర్

నేరడిగొండ: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. మండలంలోని బుగ్గారం గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు కబడ్డీ టోర్నమెంట్ జిల్లాస్థాయి పోటీల్లో రెండో స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ వారిని అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడల్లో మరింతగా రాణిస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఆడాలని ఆకాంక్షించారు. క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.